ఈనాడు
ఎన్ఆర్ఐ

# ‘ధిరుక్ ధిరుక్ తిల్లాన’ ఆల్బమ్ విడుదల



డాలస్: అమెరికాలోని డాలస్‌లో ‘ధిరుక్ ధిరుక్ తిల్లాన’ సంగీత ఆల్బమ్ విడుదల ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ప్రవాసాంధ్ర ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర ముఖ్య అతిథిగా విచ్చేసి ఆడియోను విడుదల చేశారు. సంగీత దర్శకుడు రాజ్‌శేఖర్ సూరిబొట్ల ఆల్బమ్‌ను రూపొందించారు. పద్మ ఖమ్మంకర్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరించారు. పోటీల్లో విజేతగా నిలిచిన గాయకుడు సంతోష్ ఖమ్మంకర్, సినీ గాయనీమణులు రమ్య బెహర, సుమంగళి, ప్రణవి ఆచార్య, సాయి శివాని, లక్ష్మీనాగ్ సూరిబొట్ల, శ్రీనివాస మౌళిలు గానం చేసిన ఆరు మెలోడి పాటలు ఆల్బంలో పొందుపరిచారు. చంద్రబోస్, వడ్డేపల్లి కృష్ణ తలో ఒక పాటను కంపోజ్ చేశారు. నవీన్, రాజశేఖర్, నవీన్, రాజా, కల్యాణ్, కిరణ్, సైరిల్ ఎం వాద్యకారుల ఆధ్వర్యంలో స్వర్ సింధు స్టూడియోస్‌లో రికార్డింగ్ చేశారు.




సంగీత ప్రియుల కోసం విశేష కృషి చేసి ఆల్బమ్‌ను విడుదల చేసిన రాజ్‌శేఖర్ సూరిబొట్లను ప్రసాద్ తోటకూర ప్రశంసించారు. మాతృదేశం నుంచి వచ్చిన వారితోపాటు స్థానికంగా ఉన్న టాలెంట్‌ను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఆల్బమ్‌లోని ఒక్కొక్క పాటను డాక్టర్ నర్సింహారెడ్డి ఉరిమిండి, సుబ్రహ్మణ్యం జొన్నలగడ్డ, శారద సింగిరెడ్డి, శ్రీనివాస్ ప్రభాల, నాగలక్ష్మి సంతనాగపోలన్, లక్ష్మీ నాగ్ సూరిబొట్లలు విడుదల చేశారు. ఆర్పీ పట్నాయక్, సురేశ్ మాధవపెద్ది, చంద్రబోస్, వడ్డేపల్లి కృష్ణ, శ్రీనివాస్‌మౌళి, శ్రీకృష్ణ తదితరులు వీడియో సందేశం ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఏర్పాట్లను పరిమళ మార్పాక పర్యవేక్షించారు.

